ఘనంగా సీత్లా వేడుకలు

ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో మంగళవారం సీత్లా వేడుకలు అంబరన్నాంటాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాన్ని చాటాయి. ఈ వేడుకల్లో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీజే, బ్యాండ్ వాయిద్యాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం గిరిజనులు తండా సమీపంలోని సీత్లా మాత ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు.



కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, నాయకులు మండ్లీ రాములు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనితావిజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, తండా నాయక్‌రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

- ఆమనగల్లు, జూలై 29(ఆంధ్రజ్యోతి)

వైభవంగా నాగుల పంచమి



శంషాబాద్ మండలం ఘాన్సిమియాగూడ ఎల్లమ్మ ఆలయం వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

జిల్లా వ్యాప్తంగా నాగుల పంచమిని వైభవంగా జరుపుకున్నారు. ఆలయాలను మంగళవారం శోభాయమానంగా అలంకరించారు. వేకువజాము నుంచే మహిళలు ఆలయాల వద్దకు బారులుతీరారు. పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని నాగ దేవతను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద సందడి నెలకొంది.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ జూలై 29



ఆయిల్‌పామ్ మొక్క నాటి నీరుపోస్తున్న మంత్రి తుమ్మల, స్పీకర్ ప్రసాద్‌కుమార్

ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానం

రైతులకు మేలు రకం మొక్కలు అందించాలి

దక్షిణ భారత నేలలు ఈ సాగుకు అనుకూలం

వచ్చే ఏడాది వికారాబాద్‌లో పామాయిల్ పరిశ్రమ

మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వికారాబాద్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, రైతులు ఈ సాగును ఎంచుకుని లాభాల బాటలో ముందుకు సాగాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెగా పామాయిల్ ప్లాంటేషన్‌లో భాగంగా మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో కొత్రేపల్లిలో రంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదెకరాల్లో పత్తి సాగు కంటే ఒక ఎకరా పామాయిల్ సాగు చేయడం ఎంతో లాభమన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉద్యానవన శాఖ అధికారులు నాణ్యత కలిగి అధిక దిగుబడి ఇచ్చే మేలు రకమైన మొక్కలను రైతులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు మొక్కలతో పాటు డ్రిప్ సదుపాయం కల్పించాలన్నారు.

కూరగాయల సాగు పెంచాలి

దక్షిణ భారత దేశం ఆయిల్ ఫామింగ్‌కు ఎంతో అనువైందన్నారు. మంచి ధర అందించి రైతులను ప్రోత్సహించాలని కోరుతూ త్వరలో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులందరూ కలిసి ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామింగ్ 31 జిల్లాల్లో కొనసాగుతోందని, రంగారెడ్డి జిల్లాలోనే ఈ సాగు కొంత ఆలస్యమైందని చెప్పారు. ఈ మొక్కలను ఒక్కసారి నాటితే 40 సంవత్సరాల వరకు

మిగతా 7వ పేజీలో...

‘కాగ్నా’పై ఎత్తిపోతలు

చిలుక వాగు ప్రక్షాళనకు ప్రత్యేక నిధులు



బహిరంగ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పక్కన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, వేదికపై చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు

ఈ ప్రాంతవాసిగా అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి

1,37,599 కనెక్షన్లకు 200 యూనిట్ల ఉచిత కరెంటు

తాండూరు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జుంటుపల్లి, దౌలాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాగ్నా నది నీరు వృథాగా పోకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం జుంటుపల్లి, దౌలాపూర్, తాండూరు పట్టణంలో మంగళవారం రూ.230 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.

తాండూరు/యాలాల/ పెద్దేముల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణాన్ని వరద నీటితో ముంచుతున్న చిలుక వాగు ప్రక్షాళనకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరిక మేరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గేమ్ చేంజర్ లా మార్చేందుకు ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాండూరు ప్రాంతం నుంచి ప్రముఖులైన మర్రి చెన్నారెడ్డి, మాణిక్‌రావు, చంద్రశేఖర్ వంటి నాయకులు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమగ్ర ప్రణాళిక తయారు చేసుకొని నిరంతరం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో

మిగతా 7వ పేజీలో...



ప్రత్యేక నిధులు కేటాయించాలి: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డిప్యూటీ సీఎంను కోరారు. ఆయన మాట్లాడుతూ తాండూరులో బైపాస్ రోడ్డు, పారిశ్రామికవాడల సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో మరో రెండు విద్యుత్ సబ్ స్టేషన్‌లను మంజూరు చేయాలన్నారు. చిలుకవాగు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తాండూరుకు ప్రత్యేకత ఉంది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే తాండూరుకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గుర్తు అన్నారు. ఆయన మాట్లాడుతూ రాజకీయంగానే కాకుండా తాండూరు నాపరాయి ప్రపంచంలోనే గుర్తింపు పొందిందన్నారు. బీఆర్ఎస్ వాళ్లు ఉచిత బస్సును రద్దు చేయాలని కోరుతున్నారని మండిపడ్డారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సొంత జిల్లా కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. చీఫ్‌విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందన్నారు.



భట్టి విక్రమార్కకు చిన్ననాటి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆయన స్నేహితుడు రవీందర్‌రావు

మహేశ్వరాన్ని ప్యూచర్ సిటీలో కలపాలి

» మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మహేశ్వరం మండలంతోపాటు కందుకూరు మండలంలో మిగిలిన గ్రామాలను కూడా ప్యూచర్ సిటీలో కలపాలని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నేతలతో కలిసి హైదరాబాదులో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్యూచర్‌సిటీ అభివృదికి సీఎం



మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడుతున్న కేఎల్లార్

రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కందుకూరు మండలంలోని 16 గ్రామాలను ప్యూచర్‌సిటీలో విలీనం చేశారని మిగిలిన గ్రామాలను కూడా ప్యూచర్ సిటీలో కలపాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మహేశ్వరం మండలంలో మొత్తం 30 పంచాయితీలు ఉండగా కేవలం తుమ్మలూరు, మొమబ్బత్‌నగర్ గ్రామాలను మాత్రమే ప్యూచర్ సిటీలో కలుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, అలా కాకుండా మండలంలోని అన్ని గ్రామాలను ప్యూచర్ సిటీలో కలపాలన్నారు.

జీవాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టాలి

» జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి మధుసూదన్

మంచాల/యాచారం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మూగజీవాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పశు సవంర్ధక శాఖ అధికారి మధుసూదన్ అన్నారు. గొర్రెలకు మూతివాపు టీకా వాక్సినేషన్‌లో భాగంగా మంగళవారం ఆయన ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల్లో పర్యటించారు. ఎలిమినేడు, తాళ్లపల్లిగూడ, ఆగాపల్లి తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతివాపు సోకిన గొర్రెల్లో జ్వరం, నోటి లోపల పుండ్లు, నాలుక నీలిరంగులోకి మారుతుందన్నారు. కాళ్లలో నొప్పులు, మేత తినకపోవడం వంటి



తాళ్లపల్లిగూడలో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న మధుసూదన్

లక్షణాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ వి.సుధ, సిబ్బంది శ్రీశైలం, శివరాజ్ పాల్గొన్నారు.

విధిగా టీకాలు వేయించాలి

గొర్ల కాపరులు జీవాలకు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలను విధిగా వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. యాచారం మండల కేంద్రంలో మేకలు, గొర్రెలకు నీలి నాలుక టీకా వేస్తున్న తీరును పరిశీలించారు. జిల్లాలో మొదటి రోజు 24,366 మేకలు, గొర్రెలకు టీకాలు వేశామని తెలిపారు. జిల్లాలో 1.60 లక్షల మేకలు, గొర్రెలకు టీకాలు వేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. టార్గెట్‌ను పది రోజుల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

ఎయిర్‌పోర్టుకు మరో అరుదైన గుర్తింపు

శంషాబాద్‌రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరో అరుదైన ఏసీఐ లెవల్ 1 గుర్తింపు వచ్చినట్లు జీఎంఆర్ అధికారులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్(ఏసీఐ) వరల్డ్ నుంచి ఏఐసీఐ యాక్సెసిబిలిటీ అక్రిడిటేషన్ లెవల్ -1 లభించిందని పేర్కొన్నారు. జీఎంఆర్ ఏరో నేతృత్వంతో జరిగిన కార్యక్రమంలో ఈ గుర్తింపు లభించిందన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు కల్పించిన ప్రయాణ వసతులకు గాను గుర్తింపు దక్కిందన్నారు. విమాన ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే జీఎంఆర్ లక్ష్యమని చెప్పారు. ర్యాంపులు, సూచిక బోర్డులు, యాక్సెసిబుల్ వాష్‌రూములు, వంటి సేవల్లో ఉత్తమ సేవలు అందించడంతోనే గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు.

ముందస్తు చర్యలు తప్పనిసరి

» వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

» ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి దివ్యదేవరాజన్

రంగారెడ్డి అర్బన్ జూలై 29 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి, సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ అధికారులను ఆదేశించారు. సెర్ప్ సీఈవో కార్యాలయం నుంచి మంగళవారం అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్‌సాగర్ పరిసర ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న వంతెనలు, నిండిన చెరువులను తనిఖీ చేసి లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా రెవెన్యూ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, ఆయా శాఖల టీమ్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని, అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జీవాలు, పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో సంగీత, వైద్యాధికారి వెంకటేశ్వరరావు, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీపీవో సురేష్‌మోహన్, డీఆర్‌డీఏ పీడీ శ్రీలత, డీఈవో సుశీందర్ రావు, డీఎస్‌వో పారిజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి దివ్యదేవరాజన్

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

7



పేదలకు భూములు పంచాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

7



కర పత్రాలను పంపిణీ చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

ఘట్‌కేసర్, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు సాగిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర అన్నారు. ఆగస్టు 19 నుంచి 22 వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరిగే సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలపై ప్రచారాన్ని మంగళవారం ఘట్‌కేసర్‌లో ఆ యన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో నియంతృత్వం మితిమిరిపోతోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఉన్న ఉద్యోగాలను ఊడగోడుతున్నారని వాపోయారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకొని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని మండిపడ్డాడు. సీపీఐ భవిష్యత్ కార్యచరణపై మహాసభల్లో చర్చిస్తారని తెలిపారు. మహా సభల విజయవంతానికి ప్రజలు, వ్యాపారులు విరాళాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో సత్యప్రసాద్, జయచంద్ర, ఈశ్వర్, శివ పాల్గొన్నారు.

బృహత్ ప్రకృతి వనంలో చెట్ల నరికివేత

- పదెకరాల్లో మొక్కలన్నీ నేలమట్టం
- మైల్వార్ శివారులో ఘటన
- భూమి తమదంటూ మహిళ ఆక్రమణ
- పోలీసులకు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు



మొక్కలను నరికివేయడంతో మైదానంలా మారిన మైల్వార్ పల్లె ప్రకృతి వనం



నరికివేసిన చెట్లతో వేసుకున్న గుడిసె

బషీరాబాద్, జూలై 29(ఆంధ్రజ్యోతి): నాలుగేళ్ల కిందట ప్రభుత్వం బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన వేలాది చెట్లు నెలమట్టమయ్యాయి. ఓ కుటుంబం ఆ భూమి తమదంటూ ప్రభుత్వ భూమిలో చెట్లను నరికివేయించడంపై గ్రామంలో చర్చనీయాంశమైంది. ఆ స్థలంలో పంట సాగు చేస్తోంటే అధికారులేం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి నర్సింహాగౌడ్ పోలీసులకు ఫిర్యాదుతో ఈ విషయం మంగళవారం వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మైల్వార్ శివారు అటవీ ప్రాంత సర్వే నంబరు 235లో పది ఎకరాలను 2022లో రెవెన్యూ అధికారులు బృహత్ పల్లె పకృతి వనం కోసమని పంచాయతీకి కేటాయించారు. ఈ స్థలంలో ఉపాధి హామీ పథకం కింద 18వేలకుపైగా వివిధ రకాల మొక్కలను నాటారు. వాటిని పెంచేందుకు ఇప్పటి రూ.లక్షల్లో వ్యయం చేశారు. సామగ్రికి సైతం నిధులు వెచ్చించారు. కాగా బృహత్ ప్రకృతి వనం భూమి మాదంటూ మైల్వార్‌కు చెందిన మెతుకు బసమ్మ అనే మహిళ చెట్లను కూలీలతో నరికివేయించింది. ఆ భూమి ఆటవీ ప్రాంతంలో ఊరి చివర ఉండడంతో మొదట గ్రామస్తులు గుర్తించలేదు. ఇది కొన్ని రోజులుగా జరుతోంది. నాలుగు రోజుల కింద గ్రామస్తుల సమాచారంతో పంచాయతీ కార్యదర్శి నర్సింహాగౌడ్ అక్కడికి వెళ్లి చూడగా చెట్లన్నీ నరికేయడం చూసి ఖంగుతిన్నాడు. ప్రభుత్వ భూమిలో చెట్లు నరికి పంట ఎలా వేస్తారని అక్కడున్న మహిళను ప్రశ్నించారు. 'ఈ భూమి మాది. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.' అంటూ సదరు మహిళ విరుచుకుపడిందని కార్యదర్శి వాపోయాడు. పూర్వీకులనుంచి ఈ భూమి తమదని కార్యదర్శిపై మండిపడ్డారు. దీంతో సెక్రటరీ వెంటనే ఎంపీడీవో తిరుమలస్వామి, ఎంపీవో విజయ్‌కుమార్‌లకు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులెవరూ క్షేత్రస్థాయికి రాలేదని, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎంపీడీవో ఆఫీసులో ప్రకృతి వనం భూమి పత్రాలు దొరకక అధికారులు తల పట్టుకుంటున్నారు. కాగా చెట్లు నరికి, భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు చేశామని పంచాయతీ కార్యదర్శి చెప్పారు.



చెట్ల నరికివేతకు ముందు బృహత్ పల్లె ప్రకృతి వనం(ఫైల్)

రోడ్డు కోసం తహసీల్దార్‌కు వినతి

రంగారెడ్డి అర్బన్/శంకర్‌పల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మండలం సింగాపురం పరిధి సర్వే నంబర్ 51లోని వెంచర్‌కు వెళ్లేందుకు 30 అడుగుల దారి ఇప్పించాలని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ(మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్) ఉద్యోగులు మంగళవారం శంకర్‌పల్లి తహసీల్దార్‌ను కోరారు. 1990లో సింగాపురం సర్వే నంబర్ 51లో 3.8గుంటల భూమిని కె.మాణిక్యమ్మ వద్ద కొని 1992లో 58ప్లాట్లుగా లేఅవుట్ చేశామని చెప్పారు. సంగారెడ్డి-శంకర్‌పల్లి మెయిన్ రోడ్డు నుంచి తమ వెంచరుకు వెళ్లేందుకు 30ఫీట్ల రోడ్డు ఉందని తెలిపారు. ఆ రోడ్డును అక్రమించారని చెప్పారు. సర్వే నంబర్ 51, 52లోని ప్లాట్ల యజమానులంతా ఎల్ఆర్ఎస్ కట్టారన్నారు. వెంచర్‌కు ఉత్తరం, పడమర, దక్షిణాల్లోని భూమిలో పాట్లుగా చేసి ప్రహరీ నిర్మించినట్లు చెప్పారు. దక్షిణం వైపు ప్రహరీ కారణంగా 51 సర్వే నంబర్ లోని కొంత భూమి ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. ఆక్రమదారులపై చర్యలు తీసుకుని వెంచర్‌కు దారి ఇప్పించాలని కోరారు. తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎంఈవీ.ప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్ బి.శ్రీనివాస్, కార్యదర్శి ఎం.అర్జున్, జాయింట్ సెక్రటరీ సురేష్, కోశాధికారి ప్రతాప్‌రాజు తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



వాహనంలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

మోమిన్‌పేట్, జూలై 29(ఆంధ్రజ్యోతి): 102, 108 వాహనాల సిబ్బంది ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉండాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్‌లో 102, 108 వాహనాలను జిల్లా సూపర్‌వైజర్ అబ్దుల్ రహీంతో కలిసి తనిఖీ చేశారు. అత్యవసర సేవలు 102, 108 వాహనాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. వాహనాల్లో రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సందర్భంగా ల్యాబ్ టెక్నిషియన్ నవీన్‌కుమార్, పైలెట్ మహ్మద్ జావీద్, కెప్టెన్ తాజుద్దీన్ ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్

కొడంగల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్ అన్నారు. మంగళవారం జెడ్పీ బాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాల వంట గది, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

స్థానిక ఎన్నికల్లో

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్

ఇబ్రహీంపట్నం, జూలై 29(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గోదల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన వైష్ణవి గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థలో ఎన్నికల్లో బీజేపీ అత్యధిక ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకొని ఎంపీపీ, జెడ్పీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అత్యధిక జెడ్పీటీసీ స్థానాలు గెలుస్తే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి సైతం దక్కుతుందన్నారు. నాయకులు క్షేత్రస్థాయిలో పని చేసి కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బూత్ కమిటీలతో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, దయానంద్‌గౌడ్, భోజిరెడ్డి, భాస్కర్, నాయిని సత్యనారాయణ, గణేష్, బూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీ జెండా ఎగరాలి

- పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.లచ్చిరెడ్డి

మంచాల, జూలై 29(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ జెండా ఎగరాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చాడు. పార్టీ మండలాధ్యక్షుడు నూకం రాజు అధ్యతన మంగళవారం మంచాలలో మండల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. హాజరైన లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకానికి తెరతీశారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకూ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వి.వెంకట్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ డి.బాషయ్య, ఎం.శ్రీశైలం, జంగయ్యగౌడ్, రాజు, జనార్ధన్‌రెడ్డి, రమేష్, బిక్షపతి, గౌర వెంకటేశ్, కె.వెంకట్‌రెడ్డి, మండల నాయకులు వి.జగదీశ్వర్ రెడ్డి, రాజుగౌడ్, పాండు, ఐలయ్య, పూర్ణచందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు లచ్చిరెడ్డి

మోడల్ స్కూళ్లు, కళాశాలల్లో నాణ్యమైన విద్య



నేదునూరు ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

కందుకూరు. జులై 29(ఆంధ్రజ్యోతి):గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించడంలో మోడల్ పాఠశాలలు, కళాశాలలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఐదో వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని నేదునూరు మోడల్ స్కూల్ పీఎంశ్రీ స్కూల్‌కు ఎంపికైయింది. మంగళవారం పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాల శిలాఫలకాన్ని మోడల్ స్కూల్స్ కాలేజీల అదనపు డైరెక్టర్ శ్రీనివాసచార్యులు, ఏఎంవో జయచంద్ర, ఎంఈవో నర్సింహలతో కలిసి ఎమ్మెల్సీ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు తెచ్చిన ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయులను అభినందించారు. ఏడీ శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఆదర్శవంతంగా ఎదగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ నేదునూరు ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ. ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసశర్మ, అధ్యాపకులు సురేష్, కృష్ణ, గ్లోరీ, కౌసల్య, ఎండి బషీర్, శాంతికుమారి, కరుణాకర్, అబ్దుల్లా, శ్రీవాణి, గిరిజ, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి



అకులమైలారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ప్రవీణ్‌కుమార్

కందుకూరు,జులై29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యా సంఘం(ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడు పి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మీర్కాన్‌పేట, ఆకులమైలారం, మాదాపురం, గుమ్మడవెళ్లి, కందుకూరు, గూడూరు, ముచ్చర్ల ఉన్నత పాఠశాలలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పాల్గొని సమస్యలపై స్కూళ్ల ఉపాధ్యాయులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమొచ్చి ఏడాదిన్నరయిందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా నూతన పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఆరోగ్య కార్డులను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోపై ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వహామీ మేరకు ప్రతీ నెల రూ. 7,010కోట్ల నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు ఏవీ.సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేష్, యూనియన్ మండల నాయకులు రాజుగౌడ్, శ్రీనివాస్‌నాయక్, రమేశ్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి పదోన్నతి

డిప్యూటీ కలెక్టర్‌గా ప్రభుత్వ ఉత్తర్వులు

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పలువురు ఆర్డీవోలకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగానే కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. పదోన్నతి రావడం పట్ల జగదీశ్వర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారులు, సిబ్బంది జగదీశ్వర్‌రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజు, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానం

(ఐదో పేజీ తరువాయి)

దిగుబడి ఇస్తుందన్నారు. ఎకరా సాగు చేసే రైతులకు నాటిన నాలుగేళ్ల వరకు ప్రభుత్వం రూ.51,918 సబ్సిడీ అందిస్తోందన్నారు. కంపెనీ నిర్వాహకులే రైతుల వద్దకు వచ్చి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తారన్నారు. వచ్చే ఏడాది వికారాబాద్‌లో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలు పచ్చ బడితేనే రాష్ట్రం పచ్చబడుతుందన్నారు. హైదరాబాద్ మహానగరానికి అవసరమైన కూరగాయలు ఇక్కడి నుంచే అందే విధంగా జిల్లాలో వివిధ కూరగాయల సాగు పెంచాలని ఆయన రైతులకు సూచించారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాముఖ్యత

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు నిధులు ఇవ్వలేదన్నారు. ప్రాణహిత చేవెళ్ల పథకం గురించి తాను సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడానని, ఈ పథకం ద్వారా వచ్చే అయిదేళ్లలో మన ప్రాంతానికి సాగునీరు అందుతుందని హామీ ఇస్తున్నానని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే వ్యవసాయ రంగానికి రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. జిల్లా భూములు పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని, ఒక ఎకరా వరి పంటకయ్యే నీటితో నాలుగు ఎకరాల పామాయిల్ తోటలు సాగు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ హస్మీన్ బాషా, డిప్యూటీ డైరెక్టర్ నీరజా గాంధీ, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఆర్డీవో వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, అనంత్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, సతీష్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

» పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

శంకర్‌పల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి కోరారు. శంకర్‌పల్లి, జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, శంకర్‌పల్లి, టంగటూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని సెప్టెంబర్ 1న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్‌ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులను సైతం మంజూరు చేయాలని, ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాములు, సంజీవరావు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రమ తదితరులు ఉన్నారు.

భర్త నాటిన మొక్కకు పూజలు

» యేటా పతి దేవుడి జయంతి వేడుక



తాండూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): తన భర్త నాటిన మొక్కను పెంచుతూ ఆ చెట్టులోనే జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ యేటా భర్త జయంతి రోజున వేడుకను నిర్వహిస్తున్నారు తాండూరు మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ కొట్రిక విజయలక్ష్మి. తాండూరుకు చెందిన వ్యాపారి లయన్స్ క్లబ్ సేవారత్న అవార్డీ కొట్రిక వెంకటయ్య 2016 జూలైలో తన ఇంటి ముందు ఓ మొక్క నాటారు. కాగా 2017 ఏప్రిల్‌లో అనారోగ్యంతో ఆయన మృతిచెందారు. భర్త నాటిన మొక్కను విజయలక్ష్మి అపురూపంగా పెంచి యేటా తన పతి దేవుడి జయంతి వేడుక నిర్వహిస్తున్నారు. రోడ్డు విస్తరణలో మొక్కను తొలగించాల్సి రాగా వేళ్లతోసహా పెకిలించి చెట్టును తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్తల అనుమతితో నాటించారు. యేటా చెట్టును బెలూన్లు, పూలతో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం సైతం వెంకటయ్య జయంతిని, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ సుధారాణి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప పాల్గొన్నారు.

కుల్కచర్ల ఎంఈవోను సస్పెండ్ చేయాలి

వికారాబాద్, జూలై 29(ఆంధ్రజ్యోతి): కుల్కచర్ల ఎంఈవో హబీబ్ అహ్మద్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కొన్ని ఉపాధ్యాయ సంఘాలకు ఎంఈవో ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక సంఘం సభ్యత్వ క్యాంప్‌లో పాల్గొన్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హబీబ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని కలెక్టర్, డీఈవో, రీజనల్ డైరెక్టర్లకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

పరిశ్రమలో పేలిన సేఫ్టీ వాల్

» కార్మికులకు త్రుటిలో తప్పిన ముప్పు

మేడ్చల్ టౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమలో యంత్రానికి అమర్చిన సేఫ్టీవాల్ పేలింది. త్రుటిలో కార్మికులకు ప్రమాదం తప్పింది. పెద్ద శబ్దంతో పరిశ్రమ పరిసరాలు దద్దరిల్లాయి. 20మంది కార్మికులకు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మేడ్చల్ పరిధి ఎస్‌ఆర్‌ఎస్ పైపుల పరిశ్రమలో సేఫ్టీ వాల్ పేలింది. పేలుడు సంభవించిన ప్రాంతం ధ్వంసమైంది. కార్మికులు సేఫ్టీ వాల్‌కు దూరంలో ఉండటంతో సురక్షితంగా బయటపడ్డారు.

రిసార్ట్‌లో సినీ నటి కల్పిక హంగామా

మొయినాబాద్, జూలై 29(ఆంధ్రజ్యోతి): సినీ నటి కల్పిక మొయినాబాద్ మండలం కనకమామిడి బ్రౌన్‌టౌన్ రిసార్ట్‌లో హంగామా చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. రిసార్ట్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కనకమామిడి పరిధి మిడి బ్రౌన్ టౌన్ రిసార్ట్‌కు నటి కల్పిక హైదరాబాద్ నుంచి క్యాబ్‌లో ఒంటరిగా వచ్చారు. ఆమె రూమ్‌లో దిగిన కాసేపటికి రిసెప్షన్ మేనేజర్ కృష్ణపై దురుసుగా ప్రవర్తించారు. మెనూ కార్డు, రూమ్ తాళాలు మొహంపై విసిరేసి బూతులు తిట్టారు. సిగరెట్స్ కావాలని సిబ్బందిపై మండిపడ్డారు. దీంతో పోలీసులకు సమాచారమిచ్చామని నిర్వాహకులు తెలిపారు. కాగా హైదరాబాద్‌లోని ఓ పబ్‌లోనూ ఇటీవల కల్పిక గొడవకు దిగిన ఘటన వివాదానికి కారణమైంది. ఇదిలా ఉంటే ఈ ఘటనపై కల్పిక స్పందిస్తూ.. రిసార్ట్‌లో క్యాబ్ లేదని, వైఫై ఫెసిలిటీలు లేవన్నారు. సిగరెట్ తెమ్మంటే తేలేదన్నారు. సర్వీసు విషయంలో సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా స్పందించకపోవడంతోనే తాను తిట్టానని తెలిపారు. బ్రౌన్ టౌన్ రిసార్ట్ సిబ్బంది తన పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆమె పేర్కొన్నారు.

ఘనంగా గరుడ పంచమి ఉత్సవం



ఉత్సవంలో ఎమ్మెల్యే, నాయకులు

షాద్‌నగర్ అర్బన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో మంగళవారం గరుడ పంచమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట ఉన్న ఏకశిల ఆంజనేయ స్వామితోపాటు గరుత్మంతుడికి పూజలు చేశారు. పంచామృతంతో అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాసచార్యులు గరుత్మంతుడికి, ఆంజనేయస్వామికి నూతన వస్త్రాలు, పూలు అలంకరించి నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్‌ఖాన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అగ్గనూరి విశ్వం, పట్టణ ప్రముఖులు పలబట్ల బాల్‌రాజ్‌గుప్త, పరిగి వెంకటసాయిశ్వర్ రెడ్డి, గజవాడ నర్సింహులు, కొట్ర రాజు, ఒగ్గు కిషోర్, ప్రతాప్‌రెడ్డి, కానుగు అంతయ్య, లింగారం కుమార్‌గౌడ్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రఘునాయక్, శ్రీనివాస్‌యాదవ్, బస్వం, రాంభూపాల్, నర్సింహులు పాల్గొన్నారు.

'కాగ్నా'పై ఎత్తిపోతలు

(ఐదో పేజీ తరువాయి)

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉద్యోగాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2.10 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా 1,37,599 కనెక్షన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. బషీరాబాద్ మండలం నవాంద్గికి 132 సబ్ స్టేషన్, తాండూరు నియోజకవర్గానికి 50 ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా అయిన వికారాబాద్ అభివృద్ధి గురించి ఆయన ఆలోచన చేస్తున్నారని అన్నారు. **కాగా, తాండూరు నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎంకు నిరసన సెగ తగిలింది. కాగ్నా నది ఫ్లైఓవర్‌పై రంధ్రం పడటంతో మరమ్మతులు చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, నాయకులు కొడంగల్ మీదుగా జుంటుపల్లికి వెళ్తుండగా భట్టిని అడ్డుకునేందుకు యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై వదిలి పెట్టారు.** కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేశ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ సత్తయ్య, వైస్ ఛైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, తాండూరు ఏఎంసీ ఛైర్మన్ బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హబీబ్ లాల, డాక్టర్ సంపత్ కుమార్, పట్లోళ్ల నర్సిములు, నర్సిరెడ్డి, మాధవి, శోభరాణి, కోర్వార్ ప్రభావతి, నీరజా, మధులత, పేరి రాజేందర్ రెడ్డి, హన్మంతు, అక్బర్ బాబా, భీమయ్య, యాలాల తహసీల్దార్ వెంకటస్వామి, అగ్గనూర్ బీమయ్య. ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, పక్కన కలెక్టర్ ఎస్పీ

మంగళహారతులతో స్వాగతం

తాండూరుకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులకు పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాజుల మాధవి, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శోభరాణి, మమత, సుమిత్ర, కోర్వార్ ప్రభావతి, విజయ దేవి తదితరులు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల ముగింపు సమయంలో జాతీయ గీతం ఆలపించేలా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసేలా చూడాలని పెద్దేముల్ మండలం మాజీ ఎంపీటీసీ విద్యసాగర్ వినతిపత్రం అందజేశారు. అలాగే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరుతూ బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ, నాయకులు వినోద్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి, విక్రాంత్, షోయాబ్, కానిల్ భట్టి విక్రమార్కకు వినతిపత్రాన్ని అందజేశారు.

స్పీకర్ క్యాంపు కార్యాలయంలో..

వికారాబాద్ : తాండూరు నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు తిరుగు ప్రయాణంలో వికారాబాద్ ఎమ్మెల్యే, స్పీకర్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆహ్వానం మేరకు వచ్చిన వారంతా తేనేటి విందు స్వీకరించి కాసేపు ముచ్చటించారు. స్థానిక నాయకులకు డిప్యూటీ సీఎం, మంత్రిని స్పీకర్ పరిచయం చేశారు.



కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

మక్కబుట్టలమ్మి ఎంత సంపాదిస్తావు?

● స్వీట్‌కార్న్ వ్యాపారిని పలకరించిన భట్టి



మక్క బుట్టను పరిశీలిస్తున్న భట్టి విక్రమార్క

ధారూరు: 'మక్క బుట్టల వ్యాపారంలో రోజుకు ఎంత సంపాదిస్తావు?' అంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్డు పక్కనున్న మక్క బుట్టల వ్యాపారిని పలకరించారు. తాండూరు నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం తిరుగు ప్రయాణంలో మంగళవారం సాయంత్రం ధారూరు మండలం కేరెల్లి శివారులో ఆగారు. అక్కడ మక్క బుట్టలమ్ముతున్న ధారూరుకు చెందిన ఎండీ చాంద్ వద్ద మక్క బుట్టలు కొని అతడితో మాట్లాడారు. కంకులు కాలుస్తున్న తీరును బట్టి పరిశీలిస్తూ.. వ్యాపారం ఎలా ఉంది? రోజుకు ఎంత సంపాదిస్తావు? అని అడిగారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందిస్తామని చాంద్‌కు హామీ ఇచ్చారు. అనంతరం చాంద్ కోరిక మేరకు విక్రమార్క ఫొటో దిగి వెళ్లిపోయారు.

బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి డిప్యూటీ సీఎం



ఆర్బీఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా బుయ్యని సరళ శ్రీనివాస్‌రెడ్డి అతిథులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

విద్యార్థి దశలోనే క్రీడా శిక్షణ పొందాలి

శామీర్‌పేట, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, క్రీడాకారులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో శిక్షణ పొంది ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తూంకుంటలోని రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్స్‌లో అథ్లెటిక్స్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్‌తో కలిసి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలనుకు దూరంగా ఉండాలని, క్రీడల్లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. రాజశేఖర్ మాట్లాడుతూ.. ఆగస్టు నెల 3, 4 తేదీల్లో హనుమకొండలో 14వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలకు మేడ్చల్ జిల్లా తరపున 40మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఆగస్టు 7న జనగామలో రాష్ట్ర స్థాయి జావలిన్ త్రో పోటీలు నిర్వహిస్తున్నట్లు, జిల్లా నుంచి క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. కాగా మేడ్చల్ జిల్లా పోటీల్లో అండర్- 8, 10, 12, 14, 16, 18, 20 ఏజ్ గ్రూప్‌ల నుంచి 500మంది క్రీడాకారులు పోటీల్లో తలపడ్డారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ నిర్వహణ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజు, వైస్‌ప్రెసిడెంట్ అశోక్, టెక్నికల్ కమిటీ సభ్యులు శేఖర్, సునిల్, మల్లికార్జున్, భద్రం, మణికంఠ, పీడీలు గోపాల్, ప్రభాకర్, శంకర్, పీఈటీలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



కేశంపేట: మాట్లాడుతున్న ప్రభారి పాపారావు

కేశంపేట/కొత్తూర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలని బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ప్రభారి పాపారావు పిలుపునిచ్చారు. కేశంపేటలో బీజేపీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలన్నారు. కేశంపేట మండలంలో 12 ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ గెలిచేలా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, మండల ప్రభారి మహేందర్‌రెడ్డి, మండల కన్వీనర్ మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ప్రభారి పాపారావు, కన్వీనర్ శ్రీరాములు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. కొత్తూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అమడపురం నర్సింహ్మగౌడ్, మండల శాఖ అధ్యక్షుడు అత్తాపురం మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి

ఆదిభట్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచి పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని కప్పాడు గ్రామంలో సర్వే నంబర్లు 121, 197, 200, 201, 206, 207, 252, 253, 254, 255లలో 98 ఎకరాల సీలింగ్ భూమిలో రైతులతో కలిసి ట్రాక్టర్‌తో దున్నారు. ఆయన మాట్లాడుతూ మిగులు భూములను ఓ భూస్వామి తన అధీనంలో పెట్టుకున్నాడని ఆరోపించారు. ఈ భూమిని గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగు చేసుకుంటున్నారని వారికి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కలెక్టర్, న్యాయస్థానాలు దీనిని సీలింగ్ భూమిగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. కాస్తులో ఉన్న పేదలకు ఈ భూములపై పట్టాలు ఇవ్వాలన్నారు. అధికారులు పట్టించుకోకుంటే కప్పాడు నుంచి కలెక్టరేట్‌కు పాదయాత్ర చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య, నాయకులు సామేల్, భాస్కర్, జగదీష్, జంగయ్య, రాంచంద్రయ్య, జగన్, బుగ్గ రాములు, ఎల్లేష్, ప్రభుదాస్, విష్ణుష్, రాజశేఖర్, మహేష్, దాసు, ఇందిర, అరుణ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

» జిల్లా వ్యవసాయాధికారి ఉష



మాట్లాడుతున్న డీఏవో ఉష

ఇబ్రహీంపట్నం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అవసరమైన ఎరువులు సొసైటీల్లో అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఉష అన్నారు. మంగళవారం మండలంలోని దండుమైలారం, పోల్కంపల్లి, రాయపోల్‌లోని ఎరువుల గోదాంలను పరిశీలించారు. వివిధ సొసైటీల్లో 87 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో రెండు రోజుల్లో వంద మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందన్నారు. ఈ సందర్భంగా దండుమైలారంలో ప్రకృతి వ్యవసాయం కింద ఎంపిక చేసిన రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం ముకునూరు రైతు వేదిక వద్ద రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. దండుమైలారం గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ కింద తీసుకున్నట్లు తెలిపారు. సేంద్రియ వ్యవసాయం పథకం అమలు తీరు బాగుందని, దీనిపై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయం కింద ఎంపికైన క్లస్టర్‌లో ఇద్దరు మహిళలను కృషి సఖిలుగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ఇబ్రహీంపట్నంలోని వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ సుజాత, మండల వ్యవసాయాధికారి విద్యాధరి, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, సృజన, దండుమైలారం, పోల్కంపల్లి ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

» ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్‌పర్సన్ లావణ్య

కొత్తూర్, జూలై 29(ఆంధ్రజ్యోతి): కొత్తూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. పలువురు కౌన్సిలర్లు ప్రజా సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. కొత్తగా ఏర్పడిన కొత్తూర్ మున్సిపాలిటీలోని సమస్యలన్నీ అంచలెంచెలుగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశానంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.30కోట్లతో మునిసిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రెయినేజ్ నిర్మాణాలు చేపట్టామన్నారు. మరో 10కోట్లు త్వరలోనే మంజూరవుతాయన్నారు. కొత్తూర్ కాశనకుంట కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా బ్యుటిఫికేషన్ చేస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలన్నీ కలిసి వస్తున్నాయని పేర్కొన్నారు. కొత్తూర్ పురపాలికను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాదారం నర్సింహగౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లనాయక్, చంద్రకళరాజేందర్‌గౌడ్, ప్రసన్నలతయాదయ్య, మాధవిగోపాల్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు బి.దేవేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఖాళీగా ఉన్న బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో ఎంపికైనా వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులు 31వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు(కులం, ఆదాయం, పదో తరగతి మెమో) మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, 3 సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు మధ్యాహ్నం 1 గంటల వరకే తీసుకుంటారని తెలిపారు. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు అర్హుల జాబితాను ప్రదర్శిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తైక్వాండోలో అర్యన్‌కు బంగారు పతకం



పరిగి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తైక్వాండో అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్‌షిప్-2025 రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పరిగి విద్యార్థి ప్రతిభ చాటాడు. పరిగిలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్న అర్యన్ తైక్వాండో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్‌ను సాధించారు. సరూర్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పూంసే విభాగంలో ప్రతిభను చాటి బంగారు పతకాన్ని సాధించాడు. కాగా, పాఠశాల యజమాన్యం అతడిని అభినందించింది.

నేడు కేశంపేటకు ఎమ్మెల్యే వీర్లపల్లి రాక

● రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్న శంకర్

కేశంపేట, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభించడానికి నేడు(బుధవారం) షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. వేములనర్వలో అంగన్‌వాడీ భవనం, పుట్టోనిగూడలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ, అల్వాలలో మహిళా సంఘం భవనం ప్రారంభం, 24గంటల విద్యుత్‌కు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ముదిరాజ్ భవనం, సుందరాపురంలో గ్రామపంచాయతీ భవన ప్రారంభం, కేశంపేటలో రేషన్ కార్డుల పింపిణీ, వాటర్ ఫిల్టర్, ఎస్సీ కమ్యూనిటీ భవనం, అంగన్‌వాడీ భవనం, దివ్యాంగులు భవనానికి భూమిపూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వీరేశ్ కోరారు.

నాగుల పంచమి.. ప్రత్యేక పూజలు

● ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఆమనగల్లు/కడ్తాల్/చేవెళ్ల/శంషాబాద్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ నాగుల పంచమి. మంగళవారం ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాలను శోభయమానంగా అలంకరించారు. మహిళలు ఆలయాలు, పట్టణ, గ్రామాల సమీపాలలో గల పుట్టల వద్ద పూజలు నిర్వహించి నాగదేవతలకు పాలు పోశారు. తమతమ కుటుంబాలను సల్లంగా చూడాలని నాగదేవతలను వేడుకున్నారు. కడ్తాల మండలం మైసిగండి మైసమ్మ దేవాలయంలో జరిగిన నాగుల పంచమి వేడుకల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పుట్ట వద్ద నాగదేవతకు పూజలు నిర్వహించారు. మైసిగండి



చేవెళ్ల : లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద పూజలు



కడ్తాల్ : మైసిగండిలో పుట్ట వద్ద మహిళల పూజలు

మైసమ్మ దేవాలయ ఫౌండర్‌ట్రస్టీ సిరోలిపంతూ, ఈవో స్నేహలతల ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. కడ్తాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు మైసిగండి మైసమ్మ దేవాలయానికి తరలిరావడంతో సందడి నెలకొంది. ఆమనగల్లు పట్టణంలోని కాటమయ్య, హనుమాన్, భక్తమార్కండేయ దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు,పలు చోట్ల ఉన్న పుట్టల వద్ద నాగదేవతకు మహిళలు పాలు, గుడ్లతో పూజలు చేశారు. తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన వేడుకల్లో మహిళలతో పాటు, మహిళా ప్రజా ప్రతిధులు పాల్గొన్నారు. చేవెళ్ల డివిజన్ పరిధిలో నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాల్లోని దేవాలయాల వద్ద నాగదేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలుపోసి నాగదేవత ఆశ్వీరాదం తీసుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని నాగదేవతలను ప్రత్యేకంగా పూజించి, పండ్లు, పాలు నైవేద్యంగా సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వివిధ బస్తీల్లో నాగులపంచమి సందర్భంగా మహిళలు పుట్టల వద్దకు వెళ్లి పసుపు, కుంకుమ, గంధంతో అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీ వెండికొండ సిద్ధేశ్వరస్వామి (సిద్దులగుట్ట) ఆలయ ప్రాంగణంలో ఉన్న జంటనాగుల విగ్రహాల వద్దకు వెళ్లి పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.



శంషాబాద్ : జంట నాగుల విగ్రహాల వద్ద పూజలు నిర్వహిస్తున్న మహిళలు

క్రైం కార్నర్

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

● భద్రతా చర్యలు పాటించని 'డెవలపర్స్' యాజమాన్యంపై కేసు

శంకర్‌పల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): భవనంపై నుంచి కిందపడి కార్మికుడు మృతిచెందాడు. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం లింగంపల్లి తండాకు చెందిన నేనావత్ సంతోష్(33) శంకర్‌పల్లి మున్సిపల్‌లో నిర్మిస్తున్న ఆరు అంతస్తుల భవనం వద్ద సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం నేనావత్ సంతోష్ ఐదు అంతస్తులపై నుంచి కిందపడ్డాడు. కార్మికులు స్థానికంగా ఉన్న గాయత్రి ఆసుపత్రికి తరలించారు. అయితే, తీవ్రంగా గాయపడ్డ సంతోష్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి రెండు సంవత్సరాల పాప ఉంది. ఈమేరకు మృతుడి భార్య సంతోష ఫిర్యాదు మేరకు అపార్టుమెంట్ నిర్మాణం వద్ద ఎలాంటి భద్రతా చర్యలు పాటించని వీవీఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అక్కను చంపిన తమ్ముడి రిమాండ్

కొత్తూర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అక్కను హత్య చేసిన తమ్ముడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు. కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన రుచిత(21)ను తమ్ముడు రోహిత్ హత్య చేసిన విషయం విధితమే. రుచితను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రేమిస్తున్నాడని, ఇందుకు గతంలో రుచిత తల్లిదండ్రులు ఆ యువకుడిని మందిలించారు. ఈ క్రమంలో రుచితతో తిరిగి ప్రేమికుడు ఫోన్‌లో మాట్లాడడం గమనించిన రోహిత్ అక్క రుచితతో సోమవారం వాగ్వాదానికి దిగాడు. వైర్‌తో గొంతు నులిమి హత్యచేసి పరారయ్యాడు. మంగళవారం కొత్తూర్ బైపాస్ రోడ్డు వద్ద రోహిత్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా.. రుచితను తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. ఈ మేరకు రోహిత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరించినట్లు ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు తెలిపారు.

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

శంషాబాద్ రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి భరించలేక యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దషాపూర్‌నకు చెందిన కుక్కల నర్సింహ కుమారుడు విజయ్‌కుమార్(26)కు ఈనెల 28న సోమవారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. దాంతో నొప్పి భరించలేక ఇంట్లో స్లాబ్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొన్న సిబ్బంది పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వచ్చి పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, విజయ్‌కుమార్ గతంలో అనేకసార్లు ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

షాద్‌నగర్ రూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లింగారెడ్డిగూడ శివారులో మంగళవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. సుమారు 35 సంవత్సరాల వయస్సున్న మహిళ మృతదేహం గ్రామ శివారులోని ఐడియల్ స్కూల్ వెనుక ఉన్నట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెళ్లి పరిశీలించారు. ఈమేరకు మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలి శరీరంపై ఎరుపు రంగు చీర, ఎడమ చేతికి ఏదో ఆపరేషన్ చేయించుకున్న గుర్తు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అదేచేతికి గాజు ధరించి ఉన్నట్లు చెప్పారు. మృతదేహం వద్ద చెప్పులు ఉన్నాయని, మృతిచెంది సుమారు నాలుగు నుంచి ఐదురోజులై ఉంటుందని తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసినవారు షాద్‌నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

విద్యుదాఘాతంతో కూలీ మృత్యువాత

షాద్‌నగర్ రూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై కూలీ మృతిచెందిన ఘటన షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధి చటాన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం అంతారం గ్రామానికి చెందిన బోయిన ప్రభాకర్(35) షాద్‌నగర్‌కు కూలి పనుల కోసం వస్తుంటాడు. ఎప్పటిలాగే మంగళవారం షాద్‌నగర్ వచ్చి చటాన్‌పల్లిలోని ఓ ఇంటి నిర్మాణం పనులకు వెళ్లాడు. ఈక్రమంలో అక్కడ స్లాబ్ వేస్తుండగా విద్యుత్ వైర్లు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై శరత్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ, సీలింగ్ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు : తహసీల్దార్



ప్రభుత్వ భూములు అని తెలిపే బోర్డు ఏర్పాటుచేసిన తహసీల్దార్ సైదులు

మహేశ్వరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, సీలింగ్ భూములను ఆక్రమిస్తే చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోకతప్పదని మహేశ్వరం తహసీల్దార్ సైదులు అన్నారు. మండల పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 70, 71, 72, 73లలో మంఖాల్, తుక్కుగూడ గ్రామాలకు చెందిన పది మంది రైతులకు చెందిన దాదాపు 23 ఎకరాల సీలింగ్ భూమి కబ్జాకు గురికావడంతో మంగళవారం ఆ భూముల్లో ఉన్న రోడ్లు, చిన్న చిన్న నిర్మాణాలను పోలీసుల సహకారంతో తొలగించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ, సీలింగ్, చెరువులు, కుంటలను ఎవరు ఆక్రమించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా సీలింగ్ భూముల రైతులు వ్యవసాయం చేయకుండా ఇతరులకు విక్రయిస్తే ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. మంఖాల్ రెవెన్యూలోని 23 ఎకరాల సీలింగ్ భూముల వివరాల నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి ఆ భూములను ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో నమోదు చేస్తామన్నారు. మంఖాల్ రెవెన్యూలో కబ్జాకు గురైన భూముల్లో నిర్మాణాలను తొలగించి అటి భూముల్లో ప్రభుత్వ భూములుగా బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.

ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

ఇబ్రహీంపట్నం/చౌదరిగూడ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(నల్లకంచె) బాలికల కళాశాలలో 2025-26 సంవత్సరానికిగాను ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో మిగిలిన ఖాళీల సీట్ల భర్తీకి ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.లీలావతి తెలిపారు. పదో తరగతిలో 420..ఆపైన మార్కులు సాధించిన జిల్లా విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. 31న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య దరఖాస్తులు స్వీకరిస్తామని మధ్యాహ్నం రెండుగంటల నుంచి సీట్ల కేటాయింపు లిస్టు ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని తెలిపారు. కొందుర్గు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఎస్వో ఖుర్షీద్ పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీకిగాను మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలను సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు పదో తరగతి మెమో, టీసీ, కుల ధ్రువీకరణ పత్రాలు, బోనఫైడ్, పాస్‌ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో కళాశాలలో సంప్రదించాలని ఎస్వో ఖుర్షీద్ సూచించారు.

బీజేపీతోనే మున్సిపాలిటీల అభివృద్ధి



హరిభూషణ్‌ను సన్మానిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలో బీజేపీ గెలిస్తేనే అన్నివిధాలుగా పట్టణం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు అభిప్రాయపడ్డారు. షాద్‌నగర్ పట్టణంలో మంగళవారం బీజేపీ షాద్‌నగర్ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరై సభ్యులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా షాద్‌నగర్ పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అన్నివార్డుల్లో పోటీ చేసి, విజయం సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ఓటు బ్యాంకును పెంచుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా కేంద్రం నుంచి ఇతోధికంగా నిధులను తీసుకువచ్చి పట్టణం అభివృద్ధి చెందాలంటే వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ప్యాట అశోక్, వంశీకృష్ణ, మల్చలం మురళి, ఇసునాతి శ్రీనివాస్, మోహన్‌సింగ్, కుర్మయ్య, శ్రీనివాసచారి, సుధాకరప్ప, జి.ప్రవీణ్, జె.నర్సింహ, జి.విజయ్, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను జయప్రదం చేద్దాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): సీపీఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం తెలిపారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 2న మొయినాబాద్ పట్టణ కేంద్రంలో మహాసభలు ప్రారంభించనున్న ట్లు తెలిపారు. ఈమేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరుకానున్న ట్లు వారు తెలిపారు. పార్టీ నాయకులు పెద్దసంఖ్య లో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, నాయకులు మంజుల, కృష్ణగౌడ్, శ్రీకాంత్, పెంటయ్య, మక్బూల్, అంజమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వడంలో బీఆర్ఎస్ నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి, సత్యనారాయణ

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసి ఉన్న రేషన్‌కార్డులను రద్దు చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ మూల హన్మంత్‌రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ నిరంతరం కృషిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల రేషన్‌కార్డులను రద్దు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్‌నాయక్, బాబురావు, జి.సత్యనారాయణరెడ్డి, జి.మధుకర్‌రెడ్డి, మహేందర్, కె. సుధాకర్‌రెడ్డి, జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'బుద్ధితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన

చేవెళ్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): రేపు(గురువారం) బుద్ధితో నా ప్రయాణం అనే నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్‌నాగ ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న సాయంత్రం 5గంటలకు మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గేట్ వద్ద ఉన్న పీవీ కన్వెన్షన్‌లో నిర్వహించనున్నామని, కేకే రాజు ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సమర్పణలో టెక్నాలజీతో అద్భుతంగా నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని నాటక ప్రదర్శనను తిలకించాలని ఆయన కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



గ్యాస్ సిలిండర్ మంటలార్పే విధానాన్ని వివరిస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బంది

శంకర్‌పల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): సీఐఎస్ఎఫ్ ఫైర్‌వింగ్ భానూరు(సంగారెడ్డి జిల్లా) ఆధ్వర్యంలో శంకర్‌పల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అగ్నిమాపక భద్రత, విపత్తులపై మంగళవారం అవగాహన కల్పించారు. సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ శ్రీరామ్, అసిస్టెంట్ కమాండెంట్ అర్షద్ ఆలీఖాన్‌ల పర్యవేక్షణలో విద్యార్థులకు అగ్నిమాపక భద్రత, విపత్తు నిర్వహణపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లో గ్యాస్ లీక్ అయినప్పుడు గాబరా పడకుండా దాన్ని ఆర్పే విధానం గురించి చూపించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం

ఆమనగల్లు, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేశ్, మణికంఠలు అన్నారు. ప్రజా చైతన్య కార్యక్రమాలలో ఏబీవీపీ ముందుంటుందని తెలిపారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతు లు కల్పించి విద్యార్థులకు నాణ్యమైనదన్యనందించాలన్నారు. సురేశ్, మల్లేశ్, అంజి, శివచారి, సుమన్‌నాయక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు



తలకొండపల్లి : ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఏవో రేణుక చక్రవర్తి

తలకొండపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని ఏవో రేణుక చక్రవర్తి తెలిపారు. తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు పకడల్ సహకార సంఘం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను, ఎరువుల దుకాణాలను, యూరియా గోదాంలను మంగళవారం సందర్శించారు. రికార్డులను, ఎరువుల నిల్వలను, పరిశీలించారు. మండలంలో ప్రతి రోజు 75 టన్నుల యూరియా సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని ఆమె ఆదేశించారు.

కేశంపేట : ఫర్టిలైజర్ యాజమానులు బోర్డులపై స్టాక్ వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి శిరీష సూచించారు. ఇప్పలపల్లిలోని అనన్య ట్రేడర్స్ కేశంపేటలో మన గ్రోమోర్ కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న స్టాక్ వివరాలు బోర్డులపై నమోదు చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని సూచించారు. ఆయా షాపుల్లో రికార్డుల ప్రకారం స్టాక్ ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.

మాడ్గుల : మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయాధికారి అరుణకుమారి తెలిపారు. మండల కేంద్రంలో మన గ్రోమోర్, ఇర్విన్‌లోని శ్రీనివాస ట్రేడర్స్ సూర్య ఆగ్రిషాప్‌లలో తనిఖీ చేశారు. మండలంలోని అన్ని షాపులలో 130 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, పీఏసీఎస్ కార్యాలయానికి, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి 50టన్నుల యూరియా రానున్నట్లు ఏవో తెలిపారు.

సేవలతో గుర్తింపు : సీఐ



సీఐ కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డిలను సన్మానిస్తున్న మేడిపల్లి యువకులు

యాచారం, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రజల సాదకబాధకాలు అర్థం చేసుకొని మెరుగైన సేవలందిస్తే ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డిలు అన్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు వారిని బదిలీ చేస్తూ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు మంగళవారం పోలీస్‌స్టేషన్ నుంచి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా మేడిపల్లి యువకులతో పాటు సీపీఎం నాయకులు సీఐ, ఎస్సైలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటూ ప్రజలకు సేవలందించిన ప్రతి అధికారిని, ఉద్యోగిని గుర్తుంచుకుంటారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో తమకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, యాదయ్య, శ్రీకాంత్, వెంకటేష్, సురేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, సీఐ కృష్ణంరాజును నగరంలోని సైబర్‌క్రైం స్టేషన్‌కు బదిలీ చేశారు. ఎస్సై తేజంరెడ్డిని గుండాల స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ సీఐగా సత్యనారాయణను నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఇదే స్టేషన్‌లో ఎస్సై వంశీ కొనసాగుతున్నారు.

ఆదిభట్ల నూతన సీఐగా రవీందర్



ఆదిభట్ల : రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బి.రవికుమార్ బదిలీపై ఆదిభట్ల నూతన సీఐగా రాగా, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.రాఘవేందర్‌రెడ్డి పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న బి. గురునాయుడు ఎస్వోటీ విభాగంలోకి బదిలీపై వెళ్లారు. స్పెషల్ బ్రాంచ్ రాచకొండలో విధులు నిర్వహిస్తున్న కె.నరసింహారెడ్డి పట్నం ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆదిభట్ల సీఐగా రవికుమార్ నేడు(బుధవారం) బాధ్యతలు స్వీకరించనున్నారు.

సంక్షిప్తంగా..

షాబాద్ : విద్యార్థినుల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ శివరంజని అన్నారు. మంగళవారం గురుకులంలో కరాటే క్లాస్‌ను ప్రారంభించారు. పీఈటీ రేణుక, మాస్టర్ నర్సింహులున్నారు.

కందుకూరు : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఖేష్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. నేదునూరులో మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

చౌదరిగూడ : మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ డబ్బులను చెల్లించాలని కొందుర్గు బీజేపీ మండలాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పింఛన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాచారం : వాహనదారులు డ్రైవింగ్ పత్రాలు కలిగి ఉండాలని, లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యాచారం సీఐ ఎ.నందీశ్వర్‌రెడ్డి, ఎస్సై మధులు అన్నారు. మంగళవారం సాయంత్రం యాచారంలో వాహనాల తనిఖీ చేయడంతో పాటు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్‌పల్లి/షాబాద్ : గొర్రెలు, మేకలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేయించాలని శంకర్‌పల్లి, మహారాజ్‌పేట్ పశు వైద్యాధికారులు మానసరెడ్డి, శ్రావణిగౌడ్‌లు తెలిపారు. సింగాపురం, మహారాజ్‌పేట్, జన్వాడలో గొర్రెలు, మేకలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేశారు. జీవాలు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలం హైతాబాద్‌లో టీకాలు వేశారు.

లక్ష్యం దిశగా ముందుకు సాగాలి



పీజీ ఫలితాలను విడుదల చేస్తున్న అధ్యాపకులు

మొయినాబాద్ రూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ముందుకు సాగాలని, ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు కష్టపడి చదవాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి తెలిపారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలోని యూనివర్సిటీ పీజీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను మంగళవారం కళాశాలలో ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీమ్డ్ యూనివర్సిటీ డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్వాతికరెడ్డి, వైస్ చాన్స్‌లర్ శంకర్‌లింగం, రిజిస్ట్రార్ రవీందర్, అధ్యాపకులు భీమ్, రాజు, కవిత, పవన్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, కుమారస్వామి, రఘుపతి, సుదీప్తి చాంద్, రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): దైవ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతీఒక్కరు పాలు పంచుకోవాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సన్మార్గంతోనే దైవానుగ్రహం లభిస్తుందన్నారు. ఈమేరకు ఆయన తల్లిదండ్రులు పుష్పమ్మ-నారాయణ రెడ్డిల జ్ఞాపకార్థం గ్రామంలోని శివాలయం అభివృద్ధికి మంగళవారం రూ.2లక్షల విరాళం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. వీరశైవ సంఘం అధ్యక్షుడు సర్వేశ్వర్, నాయకులు అంజయ్య, వెంకటేశ్, వెంకటయ్యగౌడ్, యాదయ్య, మల్లప్ప, చాట్ల మల్లేశ్, శ్రీకాంత్‌రెడ్డి, అర్చకులు మల్లికార్జున్, రామశర్మ, తదితరులు ఉన్నారు.

చెట్లకొమ్మల తొలగింపు



జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని పద్మారం నుంచి చౌదరిగూడ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలని గ్రామస్థులు తొలగించారు. ఆర్టీసీ బస్సుకు నిత్యం కొమ్మలు తగులుతుంటే డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. ఈమేరకు చెట్లకొమ్మలను తొలగించినట్లు వారు తెలిపారు.

- చౌదరిగూడ, జూలై 29(ఆంధ్రజ్యోతి)